మట్టు ఉబ్బడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముక్కు నుంచి నీరు కారడం, తుమ్ములు, దురద, గొంతులో గరగర, పొడిదగ్గు, ఉబ్బసం వంటి రోగ లక్షణాలు కనిపిస్తే ఊపిరితిత్తులకు ఎలర్జీ కలిగినట్లు.

ఎలర్జీ తీవ్రతరమైనపుడు స్వరపేటిక ఉబ్బడం వల్ల ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు. తర్వాత దీని వల్ల ప్రాణాంతకము కావచ్చు. ఈ స్థితిని "అనాఫిలాక్సిస్" అంటారు. ఈ దశలో గుండె వేగంగా కొట్టుకోవడం, రక్తపు పోటు పెరగడం, ఒక్కొక్కసారి గుండె ఆగిపోవటము కూడా జరగవచ్చు.

దుమ్ము, పుప్పొడి వల్ల కంటికి కూడా ఎలర్జీ కలుగవచ్చు. వీటివల్ల కన్ను ఉబ్బడం, నీళ్ళు కారటం, దురద లక్షణాలు కనబడుతాయి. మందులపై వుండు రంగు రావటానికి ఉపయోగించే టార్ట్రాజిన్ వంటి పదార్థం వల్ల, నైట్రోజమైన్స్ సాయంతో పండ బారపెట్టిన పండ్లను తిన్నప్పుడు కూడా ఎలర్జీ కలుగవచ్చు.

ముందు దేనివల్ల ఎలర్జీ కలుగుతుందో తెలుసుకోవటం అవసరం. ఇందుకు చర్మపు పరీక్ష, బ్రాంకియోల్ ఛాలెంజి పరీక్షలు జరుపుతారు. రోగి ఎలర్జీకి కారణమయిన యాంటిజెన్‌లను కనుక్కొంటారు. ఒక్కొక్కసారి ఈ పరీక్షల వల్ల కూడా తెలుసుకోలేక పోవచ్చు. అటువంటి వారు తమకు తాము దేనివల్ల ఎలర్జీ కలుగుతుంది తెలుసుకొని వాటిని వదిలేయాలి.

ముఖ్యంగా ఎలర్జీ బారి నుండి రక్షింపబడాలంటే తమకు ఏ యాంటిజన్‌లు పడవో వాటిని త్యజించటమే ఉత్తమమైన మార్గం. గాలి ద్వారా వచ్చే దుమ్ము, ధూళి పడని వారికి ప్రదేశము మార్పులు మంచిది. ఒకవేళ ప్రదేశము మార్చలేనప్పుడు వారి యాంటిహిస్టమిన్స్ అయిన ఏవిల్, ఆర్టెసిడిన్, ఏస్టిమజోల్ వంటి మందులు డాక్టరును సంప్రదించి వాడండి. ఎలర్జీ తీవ్రరూపంలో వచ్చిన వెంటనే డాక్టరును కలవాలి. వీరికి ఎడ్రినలిన్, హైడ్రోకార్టిజోన్, యాంటి హిస్టమిన్, ఫ్లూయిడ్ (గ్లూకోజ్), ఆక్సిజన్ అవసరమవుతాయి.

— కె.బి. ఆనంద్,

ఫోటోలు: విజయ్ కుమార్.

# చిలకా పలుకవే

ఒకావిడ చక్కని చిలుకనొకదానిని పెంచుకుందామనుకుంది.

వెంటనే తయారై బజారుకెళ్లింది.

ఆవిడ్ని చూడగానే ఓ చిలక 'నమస్కారం. సుస్వాగతం' అంది.

ఆవిడ పరమానందభరితురాలై పోయి—

"ఈ చిలకెంత?" అడిగింది దుకాణ దారుని.

"అది కొనద్దు మేడమ్. పిచ్చి మాటలన్నీ మాట్లాడుతుంది. వతి వాగుడుకాయ" వారించాడతను.



'ఫరవాలేదు. నాకే చిలకే బాగా నచ్చింది' కొనుక్కుంది దాన్ని.

దాన్ని చక్కటి పంజరంలో పెట్టి ముందు గదిలో వేలాడదీసింది.

మెడని ముట్టా తిప్పి, గదంతా పరికించింది చిలక.

"కొత్త ఇల్లు. చాలా బాగుంది" అంది.

దాని ముద్దుముద్దు మాటలకి పొంగి సంతోషపడి పోయిందావిడ.

ఇంతలో కాలేజీ నుంచి వాళ్లమ్మాయిలిద్దరూ వచ్చారు.

"కొత్త పిల్లలు. చాలా బాగున్నారు" అంది చిలక వాళ్లని చూసి.

ఆ పిల్లలిద్దరూ చాలా సంబరపడిపోయి వాళ్ల స్నేహితురాళ్లందర్నీ పిల్చుకొచ్చారు.

ఈవిడ హడావిడిగా వెళ్లి— చుట్టు పక్కలందర్నీ తీసుకొచ్చింది. అందర్నీ మెచ్చుకుంటోంది చిలక.

ఇది ఇంతబాగా మాట్లాడుతుంటే షాపతను అలా చెప్పాడేమిటి? ఆశ్చర్యపోయిందామె. టైమ్ అరవుతోంది. వచ్చిన అందరూ ఇంకవెళ్లి పోవడానికి రడీ అయ్యారు. ఇంతలో ఇంటి యజమాని వచ్చాడు. వెంటనే అటు తిరిగింది చిలక. అది ఏమంటుందోనని ఆత్రుతగా చూస్తూ నిశ్శబ్దంగా వుండిపోయారంతా.

"కొత్త ఇల్లు, కొత్త ఆడపిల్లలు, కానీ ఇతడు మాత్రం పాతవాడే. కాంతం వంటి పెళ్లాన్ని వదిలేసి ఇక్కడికొచ్చావా మగడా" అంది చిలక దీర్ఘం తీస్తూ. దిమ్మెరపోయాడాయన. నిశ్చేష్టురాలై పోయిందావిడ. కథ వంటికి, ఎవరిళ్లకి వాళ్లు వెళ్లిపోయారు వేగంగా. ❋

గొల్లపూడి శైలజ



## కొత్త సంవత్సరం ఆశ

గత సంవత్సరం చిత్ర రంగ ప్రవేశం చేసిన రవీనాటాండన్ పరిస్థితి ఏమంత గొప్పగా లేదు. కొత్త సంవత్సరంలో తాను చేస్తున్న యాక్షన్ ప్రేమ చిత్రం 'పరంపర' పైనే ఆశలు పెట్టుకుంది. దానితోపాటు మరికొన్ని [illegible] చిత్రాల్లో కూడా రవీనా నటిస్తోంది.